# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 16


*'రైతుభరోసా' కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తం.. వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇస్తం..' ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉన్న ఒక హామీ.. ఇలా ప్రకటించి నెల తిరక్కముందే ఆ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంతా తూచ్ అని తేల్చేశాడు. తాముచెప్పిందంతా బూటకమేనని చెప్పకనే చెప్పాడు. భూ యజమాని లేదా కౌలురైతులో ఎవరో ఒకరికి మాత్రమే సాయమందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాయమాటలకు అద్దంపట్టాడు. ఎన్నికలు కూడా కాకముందే మాటమార్చిన రేవంత్ తీరుపై అన్నదాతలు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఇలా పూటకోమాట మాట్లాడే కాంగ్రెస్ నేతలను ఎట్లా నమ్ముతరు?.. ఎవరు నమ్ముతరు?' అని ప్రశ్నిస్తున్నారు.. 'రాజకీయానికి నీకు రైతులే దొరికింద్రా' అని రేవంత్‌ను నిలదీస్తున్నారు. కాంగ్రెస్ నేతల మాటలను నమ్మితే నిండా మునుగుడేనని చెబుతున్నారు.*

-వరంగల్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ వరంగల్, (నమస్తే తెలంగాణ)

2

# ఎవరో ఒకరికేనట!

**భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తారట**

- ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్‌రెడ్డి
- ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి 'చెయ్యి'
- ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు
- ఆ పార్టీ హామీలన్నింటిపైనా సందేహం!
- రేవంత్‌ది నోరా.. మోరా అంటూ తిట్టిపోస్తున్న రైతులు







చెన్నారావుపేట : పుల్లాయబోడుతండా ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## తండాలను జీపీలు చేసిన ఘనత కేసీఆర్‌దే..

- నర్సంపేటను అభివృద్ధి చేసిన పెద్దిని గెలిపించాలి
- రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- రైతుల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న
- సీఎం సహకారంతో పంట నష్టపరిహారం ఇప్పించా
- కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

3

## ప్రజలను పలకరిస్తూ.. ఓట్లను అభ్యర్థిస్తూ..

- గీసుగొండ మండలంలో చల్లా విస్తృత ప్రచారం
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు రాదు
- ఆ పార్టీవి వారెంటీ లేని హామీలు
- ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి
- పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి

16




## రావద్దు మళ్లీ చీకటి రోజులు

# కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు

- నాడెవలన్న సచ్చిపోతే స్నానాలకు కూడా కరెంటుండకపోవు..
- మూడు గంటలకు మూడు గుంటలు కూడా పారయ్
- 24గంటల కరెంటుతోనే మేలు
- ఇప్పుడే ఎవుసం మంచిగైంది.. మళ్లీ ముంచొద్దు
- భూముల కొట్లాటలు మళ్లీ తేవద్దు
- హస్తం నేతల మాటలపై రైతుల మండిపాటు
- 'కేసీఆర్‌కే మా సపోర్టు' అంటున్న అన్నదాతలు

మధ్య పేజీలో

*'కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక ఎవుసం ఎడారైంది.. కనీసం ఊళ్లె ఎవలన్న సచ్చిపోతే స్నానాలకు బోరు మోటరు పెడుదామన్నా కరెంటు ఇవ్వని దుస్థితి అప్పటిది.. రాత్రిపూట కరెంటు కోసం పొలాలకాడికిపోయి ఎంతమంది సచ్చిపోయిన్రో లెక్కేలేదు.. మళ్లీ అసోంటి రోజులు రావద్దు..' అంటూ రైతులు, ప్రజలు తేల్చిచెబుతున్నారు. కాంగ్రెస్ అంటున్న మూడు గంటల కరెంటుతో కనీసం మూడు గుంటల భూమి కూడా పారదని, రైతులకు 24గంటల కరెంటు ఉంటేనే అన్నితీర్ల మేలుకలుగుతుందని స్పష్టం చేస్తున్నారు. ధరణితో ఒక్కొక్కటిగా భూ సమస్యలు పరిష్కారమవుతూ ఇప్పడే మంచిగుంటున్నమని, మళ్లీ ఏదో తెచ్చి లేని పంచాయితీలు పెట్టొద్దని సూచిస్తున్నారు. 'కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు' అని నొక్కిచెబుతున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 26



మాట్లాడుతున్న వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటా : చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు.. మద్దతు తెలిపిన 37 బీసీ కులాలు

16

## 'నన్నపునేని'కి సంఘాల మద్దతు

- కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం
- కుల సంఘాలు, యూనియన్లకు అండగా ఉంటా
- నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న..
- బీఆర్‌ఎస్ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే నరేందర్

11